


# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 03 ఏప్రిల్2026

4 పేజీలు





## అమరావతి రాజధాని చట్టబద్ధ బిల్లుపై సంబరాలు



- తంబళ్లపల్లి నియోజకవర్గం కురబల కోట మండలం అంగళ్లలో
- తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

తంబళ్లపల్లి, ఏప్రిల్ 2: పార్లమెంటులో అమరావతి రాజధాని చట్టబద్ధ బిల్లును తీసుకురావడంపై ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గం తిరుమల కోట మండలం అంగళ్లు కోడెలలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు కేకులు కట్ చేసి, బాణ సంచాలు పేల్చి, కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు చేశారు .

ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆయుర్ భాష, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, బొగ్గు భాస్కర్,బాలకృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లికార్జున, శివారెడ్డి, ఒట్టి కొండ రెడ్డి శేఖర, శంకర్ రెడ్డి ముస్లిం వల్లి, విశ్వనాథ్ రెడ్డి, కంటే వారి పల్లి రమణ, మాజీ ఎంపీపీలు ,మేజారి తిమ్మరాయుడు, కులయప్ప, గాలేటి వెంకటరెడ్డి,మాజీ ఎంపిటిసి బాలాజీ, ముబారక్,, మునీంద్ర, ఆనంద్, తోట్ల రవీంద్ర, విశ్వనాథ్, దమ్మున్న బావి మల్లికార్జున, రెడ్డప్ప నాయుడు, శ్రీనివాసులు, ప్రభాకర, ఆలం, వలి, జనసేన నాయకుడు మనోజ్, బీజేపీ నాయకుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు, కార్యకర్తలు హాజరై విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.




## ఆంధ్ర రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ఏకగ్రీవ ఎంపికపై హర్షం

మదనపల్లి ఏప్రిల్ 2 మనం న్యూస్: అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడంపై జనసేన పార్టీ రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర హర్షం వ్యక్తం చేశారు.... ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. అమరావతి బిల్లుపై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో 11 పార్టీలలో 10 పార్టీలు అనుకూలంగా ఓటు వేసినట్టు, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకంగా వ్యవహరించిందని విమర్శించారు.... అసెంబ్లీ, పార్లమెంట్ ఉభయ సభల నుండి వైసీపీ దూరంగా ఉండడం వారి వైఖరిని చూపిస్తోందని అన్నారు ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా ఉండడం వైసీపీకి ఇష్టం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు..

## ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పై జిల్లా వ్యాప్తంగా వేడుకలు

- కలెక్టరేట్ లో జ్యోతి ప్రజ్వలన చేసి హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్
- వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో రంగవల్లులు, విద్యుత్ దీపాలంకర ణతో వేడుకల నిర్వహణ

తిరుపతి, ఏప్రిల్ 02,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పై జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి కలెక్టరేట్ లో అమరావతి కి చట్ట బద్ధత కల్పించిన నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో జేసి ఆర్. గోవిందరావు, డి ఆర్ ఓ జి. నరసింహులు, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అసెంబ్లీలో చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని, అమరావతిని శాశ్వత రాజధానిగా తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతిని ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ లోక్ సభ, రాజ్య సభల్లో బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి కలెక్టరేట్, పట్టణం లోని డి ఆర్ డి ఏ ఎస్ హెచ్ జి మహిళలతో రంగులు తీర్చిదిద్ది దీపాలు వెలిగించడంతో పాటు ఐ సి డి ఎస్, ఆర్ అండ్ బి, మెప్మా, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి లోని మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, సాంస్కృతిక కార్యక్రమాలు, అమరావతి ప్రాముఖ్యత పై విద్యార్థుల ప్రసంగాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, ల్యాండ్ సర్వే ఏ డి అరుణ్ కుమార్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### స్విమ్స్ యాజమాన్యానికి తుది గడువు —

## ఏప్రిల్ 5 నుంచి కార్మికుల పోరాటం ఉధృతం

- హామీలు కాదు – తక్షణమే సమస్యలు పరిష్కారం కావాలి" : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి




తిరుపతి: స్విమ్స్ (SVIMS) కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యపు నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళన తీవ్రరూపం దాల్చనుంది. గత 35 రోజులుగా కార్మికులు చేస్తున్న శాంతియుత పోరాటాన్ని యాజమాన్యం పట్టించుకోకపోవడంతో, ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఆందోళనను మరింత ఉధృతం చేయనున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు.ఈ మేరకు నేడు స్విమ్స్ డైరెక్టర్‌ను కలిసి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, మరియు స్విమ్స్ యూనియన్ నేతలు వినతిపత్రం సమర్పించారు.ఉద్యమ నేపథ్యం మరియు ప్రధాన అంశాలు: * యాజమాన్యపు కాలయాపన: అధికారులు ఇచ్చిన మార్చి 31 గడువు ముగిసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. గడువు మీద గడువు అడుగుతూ యాజమాన్యం కార్మికులను మోసం చేస్తోందని నాయకులు మండిపడ్డారు.

* అమలుకాని పాత హామీలు: 2025 జూన్‌లో జరిగిన నిరాహార దీక్షల సమయంలో ఉన్నతాధికారులు ఇచ్చిన 'మూడు నెలల్లో పరిష్కారం' అన్న హామీ 9 నెలలైనా అమలుకు నోచుకోలేదు.

* కార్మికుల సహనం - యాజమాన్యపు నిర్లక్ష్యం: డిసెంబర్‌లో సమ్మె నోటీసు ఇచ్చినా, రోగుల శ్రేయస్సు దృష్ట్యా జనవరిలో సమ్మెకు వెళ్లకుండా కార్మికులు సహనం వహించారు. దీన్ని యాజమాన్యం బలహీనతగా తీసుకోవడం పరిస్థితులను ఉద్రిక్తంగా మార్చింది.

* ఏప్రిల్ 5 నుంచి కార్యాచరణ: ఏప్రిల్ 5వ తేదీ నుంచి కార్మికులందరూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటారు.సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి హెచ్చరిక:"నాలుగు సంవత్సరాలుగా కార్మికులను తిప్పలు పెట్టిస్తూ, హామీలు ఇచ్చి మాట తప్పడం యాజమాన్యానికి అలవాటుగా మారింది. రెండు రోజుల్లో పరిష్కరించగలిగే సమస్యలను కావాలనే సాగదీస్తున్నారు. 35 రోజులుగా కార్మికులు చేస్తున్న శాంతియుత పోరాటాన్ని బలహీనతగా భావిస్తే అది యాజమాన్యానికి పెద్ద పొరపాటు అవుతుంది. ఇకపై మా సహనం ముగిసింది. ఇది సాధారణ నిరసన కాదు – ఆసుపత్రి వ్యవస్థనే, యాజమాన్యాన్ని కుదిపే స్థాయిలో ఉండే ఉద్యమం."

తుది హెచ్చరిక:

ఇప్పటికైనా సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, ఏప్రిల్ 5 తర్వాత జరిగే ప్రతి పరిణామానికి, రోగులకు కలిగే అసౌకర్యాలకు పూర్తి బాధ్యత స్విమ్స్ యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని యూనియన్ స్పష్టం చేసింది. కార్మికుల ఐక్యత ముందు ఎలాంటి అడ్డంకులైనా నిలవలేవని, హక్కులు సాధించేంతవరకు ఈ ఉద్యమం ఆగదని నాయకులు ప్రకటించారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో స్విమ్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, మునికృష్ణ, మునేంద్ర, పి. వెంకటేష్, జనార్ధన్, రాజా, బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.మీడియాకు జారీ చేసిన వారు: కే. వేణుగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ (మరియు సిఐటియు నగర ఉపాధ్యక్షులు).



## పంచాయతీ కార్మికుల పాదాలు కడిగిన సర్పంచ్

- ఘనంగా సర్పంచ్ వార్డు సభ్యుల వీడ్కోలు సమావేశం



వి కోట ఏప్రిల్ 02 మనం న్యూస్: గడిచిన ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధికి కృషి చేసిన వార్డు సభ్యులకు ,పంచాయతీ కార్మికులకు వి కోట సర్పంచ్ పి ఎన్ లక్ష్మి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. సేవలను గుర్తిస్తూ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి, వారి పరిపాలనా దక్షతను, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని. తెలియజేస్తూ వారిని సన్మానించినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు తమపై నమ్మకం తో ఐదు సంవత్సరాలు తమకు సర్పంచుగా సేవలందించేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా వీ.కోటను అభివృద్ధి పథంలో నడిపించి పంచాయతీ కు గణనీయంగా రెవెన్యూ ను పెంచిన ఘనత తమకే దక్కుతుందని వారు తెలిపారు. మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైకాపా స్టేట్ సెక్రటరీ నాగరాజు సహకారంతో వి.కోటను ప్రగతి పదంలో నడిపించగలిగామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ కు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వి.కోటను పారిశుద్ధ్యంగా ఉంచిన పరిశుద్ధత కార్మికుల పాదాలు కడిగి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు తోడ్పడిన వార్డు మెంబర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరిలో పాటు వైఎస్ఆర్సిపి సెక్రటరీ నాగరాజు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం

- ఇద్దరికి తీవ్రగాయాలు

తిరుమల, ఏప్రిల్ 02,మనం న్యూస్:తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. మొదటి ఘాట్ రోడ్డులోని 22వ మలుపు దగ్గర జరిగిన ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..మొదటి ఘాట్ రోడ్డులో 22వ మలుపు దగ్గర అదుపుతప్పి పిట్టగోడను ఢీకొట్టింది ఓ బైక్. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.తిరుమల నుండి తిరుపతికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని 108లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర ప్రజలు గర్వించేలా అమరావతికి చట్టబద్ధత..

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.



(చిత్తూరు,ఏప్రిల్2,మనం న్యూస్) : ఆంధ్రుల ఆశ, శ్వాస అయిన అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంటులో ఆమోదం పొందడం చారిత్రాత్మకమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. అమరావతి చట్టబద్ధత బిల్లు లోక్ సభ, రాజ్యసభలో ఆమోదం పొందిన నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే ఒక ప్రకటనలో మాట్లాడారు. ఇందుకోసం కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, సహకరించిన ప్రధాని మోదీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రుల రాజధాని అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ బాయ్ కాట్ చేసినందుకు వైకాపా ఎంపీలు, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని హెచ్చరించారు. వైయస్ జగన్‌కి రాజధానిపై మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. నదీ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు ఆలోచన విధానం అమోఘమని అని, అమరావతిని కదల్చడం ఎవరి తరం కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, పవన్ కల్యాణ్ గారు, మంత్రి నారా లోకేశ్ గారు, కూటమి పెద్దల సమన్వయంతో దేశంలో తొలి చట్టబద్ధత కలిగిన రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించబోతుదని, ఇది రాష్ట్ర ప్రజల గర్వించదగ్గ విషయం అన్నారు.

## డివైడర్ను ఢీ కొట్టి బోల్తా పడ్డ కారు



పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్: అదుపుతప్పిని డివైడర్ను ఢీకొని హైవే రోడ్ లోని కాలువలో కారు బోల్తా పడిన సంఘటన గురువారం ఉదయం జరిగింది సంబంధించిన వివరాల మేరకు చిత్తూరు నుండి తిరుపతి వైపు వెళుతున్న కారు పూతలపట్టు మండలం కొత్తకోట సమీపన నేషనల్ హైవే కి మధ్య భాగముని వేసిన డివైడర్ ని ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో కారు కాలువలో బోల్తా పడింది ఏ ప్రమాదంలో కారు అధిక శాతం దెబ్బ తగిలింది కారులోప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు మినహా ఎలాంటి సమస్యల తలెత్తలేదు

## మాజీ వాలంటరీకి నివాళులర్పించిన ప్రముఖులు



పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్: పూతలపట్టు గ్రామానికి చెందిన లావణ్య గతంలో వాలంటరీగా పనిచేస్తూ ఉన్నది. అనారోగ్య కారణంగా బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందింది గురువారం ఉదయం విజయం కాలేజీ విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి నాయకులు హమీద్ భాష సుకుమార్ భాను ప్రసాద్ రమేష్ ముద్దు కృష్ణ ఆమె మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు అనంతరం మృతరాలు కుటుంబీకులను పిల్లలను ఓదార్చారు

## తలపలపల్లెలో దొంగలు పడ్డారు



పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్ :తలపట్ట మండలం తలపల పల్లెలో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు స్థానికల కథల మేరకు తలపులపల్లిజాతీయ రహదారకి ఆనుకొని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రొవిజన్ స్టోర్ నడుపుతున్నాడు యధావిధిగా బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు ప్రాంతంలో దుకాణం మూసుకొని ఇంటికి వెళ్ళాడు గురువారం ఉదయం దుకాణం తెరవడానికి ఇంటిలోని తాళాలు తీసుకుని దుకాణం వద్దకు రాగా దుకాణానికి వేసి ఉన్న షట్టర్ ని గుర్తుతెలియని దొంగలు దుకాణకవేసి ఉన్న షట్టర్ ను బీగాలు పగలగొట్టి అందులోనే ఫ్రిడ్జ్ లో ఉంచిన కూల్ డ్రింక్స్ ఇంటికి కావలసిన కొంత సరుకులను దొంగలించిపోయినట్లు బాధితుడు తెలిపారు

## అమరావతికి చట్టబద్ధతకల్పించడం హర్షదాయకం: తలపా దామోదరం రెడ్డి.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించడం హర్షణీయ మని కాంగ్రెస్ నాయకులు తలపా దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ పార్లమెంట్ లో తెలియజేశారని, రాజధాని పట్ల కాంగ్రెస్ వైఖరి సుస్పష్టం అన్నారు,ఆంధ్రప్రదేశ్ విభజన చట్ట హామీ ల్లోని ప్రత్యేక హోదా కల్పించాలని, అమరావతిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కల్పించి రాష్ట్ర పురోగాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని అభివృద్ధికి దోహదమవుతుందని తెలిపారు.

## వృద్ధుల కోసం సేవా కార్యక్రమం – (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో అన్నవితరణ, వస్త్రాల పంపిణీ








బంగారుపాళ్యం, ఏప్రిల్ 02: మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడికి వచ్చిన వృద్ధాప్యంలో ఉన్న పురుషులు, మహిళలు, అవ్వలు, తాతలకు అన్నవితరణ నిర్వహించడంతో పాటు చీరలు, టవల్స్ మరియు ఇతర వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర నాయకత్వం వహించగా, దాదాపు 60 మంది వృద్ధులకు సహాయం అందించబడింది.ఈ సేవా కార్యక్రమంలో మోనిషా, వెంకటరమణ, అశోక్, శంకర్ నాయుడు, మొగిలిష్, ధరణి, సుందరాజ, రెడ్డప్ప, జై చంద్ర, హేమచంద్ర, జిలాని, P .వెంకటేష్, చిట్టిబాబు, వెంకటేష్ రెడ్డి మరియు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వృద్ధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.సమాజంలోని బలహీన వర్గాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగించేందుకు కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## వరదరాజు స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి పూజ





పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్ : శ్రీదేవి భూదేవి సతీ సమేత పూతలపట్టు వరదరాజు స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి పూజ గురువారం జరిగింది దేవస్థానం నందు చైత్రమాసము సత్యనారాయణ స్వామి పూజకి చుట్టుపక్కల నుండి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు వరదరాజస్వామి దేవాలయం నందు అర్చకులు నరసింహులు స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తులను ఆకట్టుకునే విధంగా చేశారు పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి!

- వాహనాలు నడిపేటప్పుడు కుటుంబాన్ని గుర్తుకు తెచ్చుకో!
- నీ భవిష్యత్తు నీ చేతిలోనే పూతలపట్టు సీఐ గోపి!






పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్:వాహనాలు నడిపేటప్పుడు ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని వాహనం నడిపేటప్పుడు మీ కుటుంబాన్ని గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నీ భవిష్యత్తు నీ చేతిలోనే ఉందని అది గుర్తించుకొని వ్యవహరించాలని గురువారం పూతలపట్టు సీఐ గోపి విద్యార్థులు నిర్దేశించి ప్రసంగించారు వేము ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ గోపి ఈ సందర్భంగా మాట్లాడుతూ వేము ఇంజినీరింగ్ కాలేజీలో బి.టెక్ విద్యార్థుల కోసం రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పూతలపట్ట సీఐ గోపిముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విశదీకరించారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నదని, ముఖ్యంగా యువతలో నిర్లక్ష్య ధోరణి ప్రధాన కారణంగా మారుతున్నదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాల పట్ల కట్టుబాటు ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ డా. నవీన్ కిలారి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలతోనే కాకుండా సామాజిక బాధ్యతతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా తమ భద్రతతో పాటు సమాజ భద్రతను కాపాడే బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాలేజీ తరఫున భవిష్యత్తులో కూడా ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- రోగులకు అందుబాటులో ఉండండి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచన సలహాలు
- ఆస్పత్రి సిబ్బంది వైద్య అధికారులను సేవలు గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్.



బంగారుపాలెం ఏప్రిల్ 2 మనం న్యూస్ జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ గురువారం బంగారుపాలెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో రికార్డులను. రోగులకు ఇస్తున్న వైద్య ఆరోగ్య శాఖల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో అన్ని వస్తువులు ఉన్నదా లేదా అని తనిఖీ నిర వ్యహించారు. అధికారులు డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించడమే అధికారుల ఉద్దేశమని అన్నారు. ప్రతి ఒకరు వైద్యం కొచ్చే వారిని అభిమానంతో ఆత్మీయముతో పలకరించి వారికి వైద్యం అందించడమే డాక్టర్లు బాధిత అని అన్నారు. అనంతరం రికార్డులతో పాటు ఆస్పత్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పలువురు పాల్గొన్నారు

### సర్పంచులకు ఘనంగా సన్మానించి

# ముఖ్యఅతిథిగా ఎంపీపీ నాగ హేమ సుందర్ రెడ్డి





వెదురుకుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 2: వెదురుకుప్పం మండల కేంద్రంలో గురువారంసర్పంచుల పదవీకాలం నేటితో ముగియడం సందర్భంగా మండల సర్పంచుల సంఘ అధ్యక్షురాలు కామసాని భారతి పద్మనాభరెడ్డిను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కాలంలో మీరు చేసిన సేవలు ప్రజలకు అంకితం అయిందని ఇటువంటి పదవులు మరెన్నో పొందాలని దేవుని కోరుతున్నానని తెలియజేశారు. అదేవిధంగా జడ్పిటిసి సుకుమార్ ప్రసంగిస్తూ ఐదు సంవత్సరాలు ఎన్నడూ లేని విధంగా ఈ మండలాన్ని మీరు చేసిన సేవలను గుర్తించి ఇక్కడ వచ్చిన సర్పంచ్లకు ఘనంగా సన్మానించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి,ఎంపీపీ బండి నాగరాణి హేమ సుందర్ రెడ్డి, జెడ్పీటీసీ చల్లం పాళ్యెం సుకుమార్ , సర్పంచ్ అధ్యక్షురాలు కామసాని భారతి, ఎక్స్ జెడ్పిటిసి,& వైయస్సార్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వెంకటేష్ , చొక్కా గోవిందయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కోలార్ వెంకట ప్రకాష్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ లోకనాథ్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు సామిరెడ్డి ధనుంజయ రెడ్డి, నెక్స్ట మండల యువత అధ్యక్షులు బోడిరెడ్డి నరేష్ రెడ్డి, పచ్చికాపలం పంచాయతీ యువత నాయకులు మనోజ్, వైస్ ఎంపీపీ బట్టే సుబ్రహ్మణ్యం, బొమ్మయ్యపల్లి మాజీ సర్పంచ్ గోవిందయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని సేవలను అభినందించారు.

గ్రామాభివృద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలు, చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# 19న బిసి మహాసభను విజయవంతం చేయండి


- బీసీల హక్కుల సాధనకై సమావేశం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుల కరపత్రాలను ఆవిష్కరించారు



తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 2 మనం న్యూస్ : ఏప్రిల్ 19 వ తేదీన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సదస్సు తిరుపతి రామ తులసి కళ్యాణ మండపం లొ నిర్వహిస్తున్న సభ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కరపత్రాలను ఆవిష్కరించి బీసీలందరూ ఐకమత్యంతో సభను విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి షణ్ముగం పిలుపునిచ్చారు . గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కేంద్రంలోని బీసీ నాయకులు, రాష్ట్రంలోని బీసీ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు, హాజరవుతారన్నారని .బీసీ మంత్రులైనటువంటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, పాల్గొంటారన్నారు.ఈ ఆత్మీయ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్ర,తెలంగాణ, తమిళనాడు,కర్ణాటక,కేరళ,పాండిచ్చేరి, ప్రతినిధులతో పాటు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొంటారన్నారు.ఈ సమావేశంలో చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, 50వేల కోట్లతో బీసీలకు ప్రత్యేక సప్లై ఏర్పాటు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరన్నట్లు చెప్పారు. జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సుగుణవతి యాదవ్ మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ మహిళలకు కోట కల్పించాలని,బీసీ పరిశోధక విద్యార్థులకు రాజు ఫెలోషిప్ మంజూరు చేయాలని, బీసీల ఆదాయపరిమితి 20 లక్షల రూపాయలకు పెంచాలని, సంచార జాతులకు 10 శాతం విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఈ సమావేశం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తామన్నారు. సందర్భంగా బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ బీసీల కుల గణన చేయాలని జనాభా దామాస ప్రకారం మేం ఎంతో మాకు అంత హక్కును కల్పించాలని బీసీల అభివృద్ధికై ఈ సంఘం అనేక పోరాటాలు చేస్తున్నదని బీసీలందరూ ఐకమత్యంతో ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పూసల రవి సంచార జాతుల జాతీయ ఉపాధ్యక్షులు, జాతీయ కార్యదర్శి ఈశ్వర్ ప్రకాష్, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సుగుణావతి యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాదం, జిల్లా నాయకులు మధు, రాజాబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే నల్లారి కిషోర్..



కలికిరి ఏప్రిల్ 2 మనం న్యూస్ :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో "హర్ ఘర్ జల్"కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెకు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని నిరంతరాయంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రంకొండ మండలం సంగసముద్రంలో త్రాగునీరు శుద్ధి చేసే పనులు,పాత ట్యాంకుల మరమ్మతులు, కొత్తగా నిర్మించే ట్యాంకుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ భవనాలు, మరియు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రతి మనిషికి సగటున 55 లీటర్ల సురక్షిత నీరు ప్రభుత్వం అందించడానికి ఈ పనులు చేపడుతుందని అన్నారు. ₹2వేల కోట్ల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి పథకం సరఫరా వ్యవస్థ ఆపరేషన్ మెయింటినెన్స్ కు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలు సంబంధిత అధికారులకు అప్పగించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని అన్నారు. త్వరలో మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

## జగన్ మతి తప్పి మాట్లాడుతున్నాడు

- టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ఓ.వీ రమణ



తిరుపతి,ఏప్రిల్ 02, మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ ఓ మతి తప్పిన వ్యక్తిలా మాట్లాడుతున్నాడని ఈ రాష్ట్రానికి ఆయనే దిక్కన్నట్లు ప్రవర్తిస్తున్నాడని.. టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ఓ.వీ రమణ అన్నారు. గురువారం తిరుపతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పనన్న జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా అంగీకరించారని అధికారం చేపట్టిన వెంటనే కూల్చివేతలు ప్రారంభించారన్నారు.చంద్రబాబుపై అక్కసుతోనే అమరావతిపై విషం చిమ్ముతున్న జగన్ ప్రతిపక్షంలో ఉన్న విషయం మరచిపోయి అహంభవంతో వ్యవహారిస్తున్నడన్నారు. పార్లమెంటు తీర్మానం, రాష్ట్రపతి ఆమోద ముద్ర జరిగాక కూడా అమరావతి రాజధానిపై మాట్లాడడం అయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. అధికారంలోకి వస్తే అమరావతి రాజధానిపై తిరిగి తీర్మానం చేస్తాననడం రాజద్రోహం కిందకు వస్తుందన్నారు. వైసీపీ పాలన లో మచలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను స్మగ్లింగ్ అడ్డాలుగా మార్చారని..వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి రైస్ స్మగ్లింగ్ కు రాసిచ్చారని అన్నారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే జగన్ మావిగన్ పేరు పెట్టాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదం అన్నారు. జగన్ మనస్తత్వానికి జరాసంధు పేరు గుర్తుకు రాలేదేమో అని ఏద్దెవా చేసారు. ప్లాన్ సి కింద జరాసంధు పేరు ను జగన్ పరిశీలించాలని జగన్ లో జ, రామకృష్ణారెడ్డి లో రా, ధనుంజయ రెడ్డి లో ధను కలిపి జరాసంధుడు గా పెట్టాలని జగన్ ఎందుకు అడగలేదేమో అని వ్యాఖ్యానించారు ఇకనైనా జగన్ తన తీరు మార్చుకోవాలని కోరారు

## అమరావతి ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవనాడి..

- పార్లమెంటులో అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడంపై టిడిపి నాయకులు హర్షం



గుడిపాల ఏప్రిల్ 2 మనం న్యూస్ అమరావతి ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవనాడి అని నేడు పార్లమెంటులో అమరావతి ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా ప్రవేశపెట్టిన బిల్లుకు చట్టబద్ధత కల్పించడం ఒక చారిత్రాత్మక కట్టమని టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఎంపీపీ గొల్ల హరి ప్రసాద్ చౌదరి సింగల్ విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు మరియు పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా పూర్తిగా విస్మరించిందని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పంతో అమరావతి రైతుల పోరాట కృషి ఫలితంగా నేడు పార్లమెంటులో అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడం జరిగిందని వారు తెలిపారు అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేక్ ను కట్ చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం మాజీ జెడ్పిటిసి సుమతి మురళి జనసేన పార్టీ అధ్యక్షుడు రూప్ కుమార్ పసుమంద క్లస్టర్ ఇంచార్జ్ శరత్ నాయకులు హేమాద్రి నాయుడు మునిరత్నం యాదవ్ చల్ల శేఖర్ నాయుడు రవి నాయుడు శింబు సోమనాథ్ గౌడు గోవింద గౌడ్ అర్జున్ పయని మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్రానికి ప్రజలకు మంచి రోజులు వచ్చాయి

- చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పాలమంతల సుబ్బు యాదవ్



తిరుపతి ఏప్రిల్ 2 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం కై అందరికీ ప్రజల శ్రేయస్కై కూటమి ప్రభుత్వంతో మంచి రోజులు వచ్చాయని చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు పాలమంతల సుబ్బు యాదవ్ ఆ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చాలా మంచి రోజు ఎందుకంటే గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి రాజధానిపై కక్షగట్టి మూడు రాజధానులు చేస్తామని, మూడు రాజధానులు చేస్తే తప్పేమిటి అని, ప్రజలను మభ్యపెట్టి, మోసగించి ఎక్కడా కూడా రాజధానికి కావలసినటువంటి సదుపాయాలు, అభివృద్ధి చేయకుండా మాటల గారడీతోనే ఐదు సంవత్సరాలు గడిపేసినటువంటి జగన్మోహన్ రెడ్డి, అసలు పాలనాపరంగా ఎటువంటి అవగాహన లేకుండా ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినటువంటి వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు విధ్వంసం, ప్రజలను మభ్యపెట్టి దోచుకోవడం జరిగింది. కానీ నారా చంద్రబాబునాయుడు ఆలోచనలు ఆయనకు ఉన్నటువంటి ఆంధ్రరాష్ట్ర ప్రజల భవిష్యత్తు, విజనరీ, చిత్తశుద్ధి ఈరోజుతో పార్లమెంటులో అమరావతి రాజధాని పై ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ అయినా అమరావతి రాజధానిని కదిలించకుండా, ప్రజలను మభ్యపెట్టకుండా ముగింపు పలకడం ఆయనకు ఉన్నటువంటి చిత్తశుద్ధికి నిదర్శనం ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి, నారా చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి ,నారా లోకేష్ బాబు కి అలాగే మా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## రాళ్ళబూదుగురు పంచాయతీ లో ఘనంగా పాలక మండలి సభ్యుల వీడ్కోలు

శాంతిపురం మండలం ఏప్రిల్ 2 మనం న్యూస్: రాజకీయాలకు అతీతంగా



పంచాయతీల అభివృద్ధి శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదుగురు గ్రామ పంచాయతీ లో గురువారం గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుల వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పనిచేసి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు పనిచేశారని ఈ సందర్భంగా తెలిపారు. రాళ్ళబూదుగురు పంచాయతీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి ఒక్క సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.రాళ్ళబూదుగురు గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులు అధికారులు నాయకుల సహాయంతో పంచాయతీ అభివృద్ధి కోసం పనిచేశానని గడిచిన ఈ ఐదు సంవత్సరాల కాలంలో పంచాయతీ అభివృద్ధి కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి అధికారి నాయకులు సర్పంచ్ ను వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరమణ, వార్డు సభ్యులు రామప్ప, వాజిద్, పారూక్, రంగారెడ్డి,శ్రీనివాసులు,చంద్రకళ, పూజా,సుబ్బమ్మ, రెస్కో డైరెక్టర్ బసవరాజు,యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మనీ,పార్టీ అధ్యక్షులు జయరాజ్, కుమార్, గోపినాథ్, సురేష్ ,ఎంపీటీసీ లక్ష్మమ్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి శివ శంకరయ్య, పంచాయతీ సిబ్బంది కుప్పన్, రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ మరియు అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడ్డ టమాటా లారీ



పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్ :మాటా లోడ్ తీసుకుని చిత్తూరు కోస్తున్న లారీ గురువారం ఎర్ర చెరువుపల్లి జాతీయ రహదారిపై రోడ్డుపై పడిపోయింది గుర్రంకొండ నుంచి టమాటా తీసుకుని చిత్తూరుకొస్తున్న లారీ ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించకపోయి రోడ్డుపై పడింది లారీలో ఉన్న టమాటో రోడ్డుపై చర్లచెదరుగా పడింది ప్రస్తుతం డ్రైవర్ కి చిన్న గాయాలతో బయటపడ్డాడు

## ఆంధ్రుల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం హర్షనీయం.

- జంగమ సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్.



లికిరి ఏప్రిల్ 2 మనం న్యూస్ :ఒక రాష్ట్రం ఒకే రాజధాని ఆంధ్రుల కలల రాజధాని అమరావతి కి భారత పార్లమెంటు లో ఏకగ్రీవ తీర్మానంతో చట్టబద్ధత కల్పించడం హర్షనియమని జంగమ కుల సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఆంధ్రుల కలల రాజధాని అమరావతి కి అన్ని పార్టీల నాయకులు ముక్తకంఠంతో మద్దతు తెలపడమే కాకుండా ఏకగ్రీవ తీర్మానంతో చట్టబద్ధత కల్పించడం అభినందనీయని అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజుగా మిగలనుందని తెలిపారు. ఇందుకు సహకరించిన అన్ని పార్టీలకు మరియు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధాని కి భూములిచ్చిన రైతుల కల సాకారమైందని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతుల ఉసురుతీశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో రోజుకో మాట మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. అమరావతి రైతుల త్యాగాలు, పోరాటం ఫలితంగా నేడు ఐదు కోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతి స్వప్న సాకారమైందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుంఠిత దీక్ష దక్షతతో రాజధాని అమరావతి కి చట్టబద్ధత కలిగిందని అన్నారు. అమరావతి వేగంగా నిర్మాణం జరిగి ఆంధ్రుల కలల రాజధాని త్వరలో సాకారం కానుందని తెలిపారు.

## జర్నలిస్టుల మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్ విజయవంతం

- అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెచ్ బాలరాజ్
- కుటుంబ సభ్యులతోతరలి వచ్చిన మీడియా ప్రతినిధులు



(చిత్తూరు, ఏప్రిల్ 2,మనం న్యూస్): జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిపాలన, ఐ అండ్ పిఆర్ విభాగం సమన్వయంతో అపోలో సంస్థ సహకారంతో గురువారం చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిహెచ్ హెచ్ )లో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరానికి జిల్లావ్యాప్తంగా మీడియా ప్రతినిధులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమగ్ర వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితిపై అవగాహన పొందారు.ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, చర్మవ్యాధులు, చెవి-ముక్కు-గొంతు (ఈఎన్ టీ), కంటి వైద్య విభాగాల్లో నిపుణుల సేవలు అందించారు. మహిళల కోసం గైనకాలజీ పరీక్షలు, పిల్లల కోసం పీడియాట్రిక్ సేవలు ప్రత్యేకంగా నిర్వహించారు.అదనంగా కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సీబీసీ), మూత్ర పరీక్షలు, రక్తంలో చక్కెర స్థాయిలు, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు. అవసరాన్ని బట్టి ఎక్స్ రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఈసీజీ, ఎకో పరీక్షలు కూడా చేశారు. మహిళల కోసం మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలను అందుబాటులో ఉంచారు.పరీక్షల ఫలితాల ఆధారంగా స్పెషలిస్టులు వ్యక్తిగత ఆరోగ్య సూచనలు, అవసరమైన చికిత్సలను సూచించారు. వైద్య సేవలు అంతరాయం లేకుండా జరిగేలా ఎఐఎంఎస్ ఆర్, జిహెచ్ హెచ్ అధికారులు సమన్వయం చేశారు. అవసరమైన వారికి ముందు సైతం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెచ్ బాలరాజ్ ఎస్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి., ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామగోపాల్ రెడ్డి ఎన్, ఐ అండ్ పిఆర్ డిడి వేలాయుదం, వివిధ విభాగాల అధిపతులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.జర్నలిస్టులు అపోలో వైద్య సేవలను ప్రశంసిస్తూ, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు.

## ఆస్థి పన్ను వడ్డీ పై 50 శాతం రాయితీ ఏప్రిల్ 30 వరకు పొడిగింపు.

- కమిషనర్ ఎన్.మౌర్య.



తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి యజమానులు బకాయి ఉన్న ఆస్థి పన్నులను, ఖాళీ జాగా పన్నులు ఒకేసారి చెల్లించి వడ్డీ లో 50శాతం రాయితీ పొందే అవకాశాన్ని ఏప్రిల్ 30 వరకు పొడిగించామని కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బకాయి ఉన్న యజమానులు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు ఏప్రిల్ 30వ తేదీ లోపు ఏక మొత్తంగా ఒకే సారి చెల్లించిన యెడల వాటిపై విధించబడిన వడ్డీనందు 50 శాతం మినహాయింపును పొందవచ్చునని తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశం వినియోగించుకొని నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి, 50 శాతం వడ్డీ రాయితీని పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే ఉంటుంది. అందుపై 2025-26 వరకు ఆస్తిపన్ను, ఖాళీ జాగా పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో ప్రజలను కోరారు.

## అమరావతికి జై కొట్టిన 'సోమల'



సోమల ఏప్రిల్ 2 మనం న్యూస్: సోమలలో కూటమి శ్రేణులుతో పాటు మండల ప్రజలు అమరావతికి జై కొట్టారు.గురువారం రాత్రి సోమల బస్టాండు కూడలిలో తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్ వెలిగించి సంబరాలు చేశారు. ఆంధ్ర రాజధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి జేజేలు కొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ రాయల్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబుతో పాటు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు మండల పార్టీ నాయకత్వం మరియు అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి వారిని తాకిన సూర్యకిరణాలు



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 2:అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుములోని గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారి ఆలయంలోగురువారం ఉదయం సూర్య భగవానుడి కిరణాలు స్వామివారి విగ్రహాలను స్పృశించాయి. ఆలయానికి వచ్చిన భక్తులు ఈ దృశ్యాన్ని చూసి పులకించి పోయారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా జరగలేదని గురువారం ఈ విధంగా జరగడంతో అందరూ స్వామివారి మహిమగా భావించారు. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి




APG&BC చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ MLA మన్నూరు సుగుణమ్మప్రతి శుక్రవారం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ గారు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 03 వ తేది శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 01 గంటల వరకు సుగుణమ్మ గారి నివాసం వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగును. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలి


## ఈ చారిత్రక విజయం చంద్రబాబుకు అంకితం

- వెదురుకుప్పంలో కూటమి శ్రేణులు సంబరాలు



వెదురుకుప్పం: మనం న్యూస్ ఏప్రిల్ 2వెదురుకుప్పం మండలం కేంద్రంలో కేంద్రంలో గురువారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని పార్లమెంట్ తీర్మానించి ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.మోహన్ మురళి ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమాన్ని టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి ఘనంగా స్కూటర్ ర్యాలీతో సంబరాలు చేసుకున్న మండల కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల బిజెపి అధ్యక్షులు అశోక్ రెడ్డి,పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చంగల్రాయరెడ్డి,జనసేన యువజన మండల అధ్యక్షులు కావలి సతీష్, క్లస్టర్ 3 కన్వీనర్ చంద్రబాబు రెడ్డి, క్లస్టర్ 4 కన్వీనర్ రమణారెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు మధు, యూనిట్ కన్వీనర్ కిరణ్ యాదవ్,తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ బాబురెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మనోహర్ నాయుడు, పోతుగంటి.వెంకటేష్, నాగరాజు రెడ్డి,జయరామిరెడ్డి,భాస్కర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రామయ్య,గోవిందస్వామి,వెంకటేశ్వర్, ప్రశాంత్,రవి కుమార్,చంద్రబాబు నాయుడు,మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,దేవరాజులశెట్టి, రుద్రప్రతిశెట్టి,బిజెపి నాయకులు శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహిళలు గీత అమ్ములు అంబిక తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైసీపీ తుమ్మ కుప్పం సర్పంచి అమరావతి తనయుడు వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మంజునాథ్



బంగారుపాళ్యం ఏప్రిల్ 2 మనం న్యూస్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని. మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం తాడేపల్లిలో. కలిసి తుమ్మకుప్పం సర్పంచి లీలావతి కుమారుడు వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మంజునాథు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్మీ. పుంగునూరు శాసనసభ్యులు మాజీ మంత్రులు పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి పూతలపట్టు నియోజకవర్గ సమస్యల గురించి ఆయనకు వివరించారు.. త్వరలో రానున్న సర్పంచి ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

### వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకముగా కలిసిన పూతలపట్టు నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్.



బంగారుపాలెం ఏప్రిల్ 2. మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, తాడేపల్లిలోని నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ని డాక్టర్ సునీల్ కుమార్ మర్యాదపూర్వకముగా కలిశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గం లో పార్టీ బలోపేతంపై చర్చించారు. గ్రామ కమిటీలను దాదాపుగా పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ కి మిగతా కమిటీలు కూడా డిజిటిలైజేషన్ చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,బంగారుపాళ్యం మండలంఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజ,యువ నాయకుడు మంజునాథ్, యాదమరి మండల సోషియల్ మీడియా అధ్యక్షుడు గజేంద్ర యాదవ్ తదితరులు కలిశారు.



## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ కు సన్మానం

- కేంద్ర మంత్రిత్వ శాఖ (హిందీ సలహా కమిటీ) సభ్యులు డాక్టర్ . పి. సి. రాయులు,

తిరుపతి ఏప్రిల్ 2 మనం న్యూస్ : కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ ను కేంద్ర మంత్రిత్వ శాఖ (హిందీ సలహా కమిటీ) సభ్యులు డాక్టర్ . పి. సి. రాయులు మర్యాదపూర్వకంగా కలిసి దుశాల వాళ్ళ కప్పి కృతజ్ఞతతో శ్రీ బాలాజీ ప్రసాదాలను అందించారు. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర రాజభాషా మంత్రిత్వ శాఖ (హిందీ సలహా కమిటీ) సభ్యులు డాక్టర్ . పి. సి. రాయులు, న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ను కలిశారు. ఈ సందర్భంగా, మంత్రిత్వ శాఖ పరిధిలోని హిందీ సలహా కమిటీలో మూడేళ్ల కాలానికి తనను సభ్యునిగా నామినేట్ చేసినందుకు డాక్టర్ . రాయులు గౌరవనీయ మంత్రి కి తమ మర్యాదలను, కృతజ్ఞతలను తెలియజేశారు.గౌరవ సూచకంగా మరియు సంప్రదాయంగా, డాక్టర్ . రాయులు మంత్రికి దుష్యాలువాలు కప్పి, శ్రీ బాలాజీ ప్రసాదాన్ని సమర్పించారు.ఈ సమావేశంలో, రాష్ట్ర గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని చాటిచెబుతూ, ఆంధ్రప్రదేశ్లో మరిన్ని పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి చొరవ తీసుకోవాలని డాక్టర్ పి సి . రాయులు మంత్రి ని కోరారు.మంత్రిత్వ శాఖ యొక్క అధికారిక సమాచార ప్రసారాలు మరియు కార్యకలాపాలలో హిందీ అమలును, దాని విస్తృత వినియోగాన్ని ప్రోత్సహించడానికి తాను కట్టుబడి ఉన్నానని డాక్టర్ పి సి. రాయులు ఆ ప్రకటనలో తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను కలిసిన ఎఫ్.ఆర్.టి.ఐ నేతలు



తిరుపతి : న్యూఢిల్లీ నుంచి తిరుపతి వచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అథారిటీ సాయిని.విజయ భారతి ని, ఫోరం ఫర్ ఆర్ టి ఐ జాతీయ కమిటీ నేత కుప్పాల. అజయ్ ప్రసన్న కుమార్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. కరాటే. చంద్ర శేఖర్ రాయల్, నెల్లూరు జిల్లా ఎఫ్ ఆర్ టి ఐ అధ్యక్షులు డాక్టర్ నారాయణ, పెద్దలు,స్వయం సేవకులు కుప్పా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు గూడూరు శ్రీ క్రిష్ణ సేవాసమితి ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ గురువారం ప్రకటనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా,ఆర్ టి ఐ యాక్ట్, హ్యూమన్ రైట్స్,లోకాయుక్త చట్టముల మీద సామాన్య ప్రజలకు కూడా అవగాహన పలు మాధ్యమముల ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల హక్కులు, విధులను బాధ్యతా యుతంగా పాటించే విధంగా ఉంటూనే,సామాన్య ప్రజల పక్షాన నిలుస్తూ అవినీతి అధికారులును మీద చట్టబద్ధంగా చర్యలు చేపట్టే విధంగా ఆర్ టి ఐ చట్టం ఉపయోగించి, అవినీతి కి వ్యతిరేకంగా కార్యాచరణ చేస్తున్నామన్నారు. ఆంధ్రా,తెలంగాణ, మొదలు రాష్ట్రంలలో కూడా ఎఫ్ ఆర్ టి ఐ సంస్థ, గవర్నమెంట్ తో సమన్వయం చేసుకుంటూ, చేపట్టే విధానాలు చాలా బాగా ఉన్నాయి అని కొనియాడుతూ,ఈ దేశ వ్యాప్తంగా,సమాజంలో,ఎక్కడ ఐనా కుల,మతాలకు అతీతంగా ఎవరి మానవ హక్కులకు భంగం జరిగినా కూడా, రాష్ట్రంలో ఉన్న అథారిటీ దృష్టి కి కానీ, న్యూఢిల్లీలోని తమ కేంద్ర కార్యాలయం శాఖ లోని తమ ఆఫీసు దృష్టికి తీసుకు వస్తే , వెంటనే వారికి న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, ఎఫ్ ఆర్ టి ఐ నేతలకు,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అథారిటీ హామీ ఇవ్వటం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న బి ఎన్ కండ్రిగ ఎ పి ఎమ్. బుచ్చినాయుడు



కండ్రిగ, ఏప్రిల్ 02,మనం న్యూస్.2025-2026 ఆర్థిక సంవత్సరంలో మండలంలో స్త్రీ నిధి లోన్స్ మంజూరు,రికవరీ లో ఉత్తమ ప్రతిభ చూపిన ఏపీఎం మునయ్య కు ఉత్తమ ప్రతిభ అవార్డు దక్కింది.గురువారం స్త్రీ నిధి ఎండీ, బ్యాంక్ లింకేజీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఆయన ఈ అవార్డు అందుకున్నారు. తనకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ ప్రగతి సాధనలో భాగస్వాములైన సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక అభిషేక అలంకారాలతో శ్రీ మేధా గురుదక్షిణామూర్తి



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 02,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ వాయులింగేశ్వరుని ఆలయ ప్రాంగణంలో గల శ్రీగురు దక్షిణామూర్తి స్వామి వారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.స్వామి వారికి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, నారికేల జలములతో అభిషేకించారు. తదుపరి స్వామి వారికి వివిధ రకాల పుష్పలతో అలంకించారు. సదరు కార్యక్రమంలో భక్తులు,పుర ప్రజలు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పై హర్షం.



బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 02,మనం న్యూస్.పార్లమెంట్లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా,బి ఎన్ కండ్రిగ మండల కేంద్రం లో నందుమండల తెలుగుదేశం పార్టీనాయకులు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలోకూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆనందోత్సాహాలతో హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రం లో స్కూటర్ ర్యాలీ నిర్వహించి పీఎం నరేంద్ర మోదీకి, సీఎం చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# బంగారుపాలెంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు

- ఓపి నమోదు శాతం పెరగాలి
- ఆసుపత్రికి కావలసిన మౌలిక వసతులు కొరకు నివేదికలు సిద్ధం చేయాలి
- ఆసుపత్రి ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



బంగారు పాల్యం, ఏప్రిల్ 2: మనం న్యూస్: బంగారుపాలెంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కావలసిన మౌలిక వసతులు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం బంగారుపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారుగ్రామ ప్రజలకు తాగునీరు, వైద్య సేవల అందుబాటు, శుభ్రత పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సాధారణ ప్రసవాలు చేసేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి అవగాహన పెంచాలన్నారు. మూడు నెలలకు అత్యవసర డ్రగ్స్,ల్యాబ్ రీజన్స్ మరియు సానిటరీ ఐటమ్స్ కొనుగోలు చేయవలసిందిగా ఆదేశించారు. డాక్టర్లు సకాలంలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. పి హెచ్ సి నందు అందించే మందులు వివరాలకు సంబంధించిన అన్ని రికార్డులను తనిఖీ చేసి స్టాఫ్ అటెండెన్స్, వ్యాక్సిన్ మెయింటెనెన్స్, డెలివరీ, లేబరేటరీ, మందుల నిల్వ తనకి చేసి పలు సూచనలు జారీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో పాత అంబులెన్స్ డిస్పోజు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ యూనిట్కు జనరేటర్ కావాలని డాక్టర్లు కోరగా ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి మౌలిక వసతులు కొరకు నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్లు శాలిని, స్వరూప, చంద్రిక, హెడ్డినర్స్ సుమతి భాయ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ విజయవంతం




పుత్తూరు మనం న్యూస్ ఏప్రిల్ 2 : కళాశాల నిర్వహణ లో లోపాలను సవరించడానికి, అధ్యాపకుల బోధనలో బాధ్యతను పెంచడానికి అకడమిక్ ఆడిట్ దోహదపడుతుందని డాక్టర్ బి. చంద్రమౌళి తెలిపారు. ప్రతిఏటా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రమాణాలను తనిఖీ చేయడానికి ప్రభుత్వం అకడమిక్ ఆడిట్ నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో గురువారం అకడమిక్ ఆడిట్ జరిగింది. అకడమిక్ అధికారులుగా డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ శ్రీమతి దుర్గ అనూజ గ పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విచ్చేసి అన్ని విభాగాలను తనిఖీ చేసి అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు..తర్వాత కళాశాల అధ్యాపకులకు ఎగ్జిట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ ప్రతి ఏటా నిర్వహిస్తుందని, ఈ ఆడిట్ వలన కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగవడంతో పాటు కళాశాల స్థిరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.. అకడమిక్ ఆడిట్ అధికారులు మాట్లాడుతూ ప్రతి డిపార్ట్మెంట్ ను పరిశీలించి కళాశాల వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు... అలాగే విద్యార్థుల్లో తెలివైన విద్యార్థులకు మెరుగైన కోచింగ్, వెనకబడిన విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన చర్యలను సిఫారసు చేస్తామని తెలిపారు... ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో చాలా మెరుగైన వసతులు, డాక్టరేట్ విద్యార్హతలు గల అధ్యాపకులు ఉన్నారని ఇంటర్ పాసయిన విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య,ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజన, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ కే. శ్రీదేవి, టి. నరసింహులు, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ పి.గాయత్రీ తదితర అధ్యాపకులు

# ఆంధ్రప్రదేశ్కు ఏకైక శాశ్వత రాజధాని అమరావతే

- అమరావతికి చట్టబద్ధతపై ఆర్సీపురంలో భారీ క్యాండిల్ ర్యాలీ.



రామచంద్రపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక శాశ్వత రాజధాని అమరావతేనని పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం హర్షనీయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. గురువారం పార్లమెంటులోని ఉభయ సభలలో ఆంధ్రప్రదేశ్కు అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం పట్ల ఆర్సీపురం ప్రధాన కూడలి వద్ద టిడిపి నాయకులు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా 2014 సంవత్సరంలో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిని చిన్న భిన్నం చేసి మూడు రాజధానులు పేరుతో మూడుముక్కలాటలు ఆడారని విమర్శించారు. అమరావతి రైతులు 1631 ఆందోళన చేసి, న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్రలు చేసి అమరావతి రాజధాని సాధన కోసం చేసిన పోరాటాలు అమోఘమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా చట్టపతులు చేసేంతవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేశారని తెలిపారు. మన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్...... మన రాష్ట్ర శాశ్వత ఏకైక రాజధాని అమరావతి అని నినాదాలు చేశారు. కేంద్రంలోని ప్రభుత్వం పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, వివిధ పార్టీల పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, ఈ. ఉమాపతి నాయుడు, సి.వెంకట ప్రసాద్ కే నరసింహారెడ్డి, ఢిల్లీనాథ రెడ్డి, లెక్కల మహేష్, సి రవికుమార్, సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, బాధూరు కోటేశ్వర్ రెడ్డి, గిరి నాయుడు, కే గిరిధర్ రెడ్డి, ముని రామిరెడ్డి, జవహర్ రాయల్, వెంకటేష్ నాయుడు, కే చంద్రశేఖర్ రెడ్డి, మాదాసు మాధవయ్య, హరి ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- తిరుపతిలో వైఎస్ ఆర్ సీపీ నేత తంబిరెడ్డి అరెస్టు చట్టవ్యతిరేకం
- పోలీసుల అరెస్టు "కిడ్నాప్ లా ఉంది" అంటూ ధర్మాసనం వ్యాఖ్యలు
- ఆ కేసులో సుప్రీం ఆదేశాలను ఎందుకు పాటించలేదని చురకలు
- – పోలీసుల కస్టడీలో వున్న వ్యక్తిని తక్షణం విడుదల చేయాలని ఆదేశం
- – హెబియస్ కార్పస్ పిటీషన్ విచారణలో ద్వి సభ్య ధర్మాసనం



తిరుపతి ఏప్రిల్ 2 మనం న్యూస్: తిరుపతిలో కలకలం రేపుతున్న వైఎస్ ఆర్ సీపీ నేత తంబిరెడ్డి అరెస్టులో గుంటూరు పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గుంటూరు పోలీసుల చర్యలు చట్టబద్ధతను మించిపోయాయని, అరెస్టు తీరు కిడ్నాప్ ను తలపించేలా ఉందని ద్విసభ్య ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. చట్టాన్ని అమలు చేయాల్సిన వారే ఇలా వ్యవహరించడం ఆక్షేపణీయమని ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా కేసు పేరుతో తంబిరెడ్డిని గుట్టుచప్పుడు కాకుండా అరెస్టు చేసి, 48 గంటలు గడిచినా న్యాయమూర్తి ఎదుట హాజరు పరచకపోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ''41ఏ సీఆర్ పీసీ నోటీసు ఇవ్వాల్సిన కేసులో సుప్రీం ఆదేశాలను ఎందుకు అనుసరించలేదు, పోలీసులు చట్ట బద్ధంగా వెళ్లకుండా కిడ్నాపర్లుగా వ్యవహరించడమేంటని□ ప్రభుత్వ తరపు న్యాయవాదిని నిలదీసింది.

**''పోలీసుల అరెస్టులు కిడ్నాప్ లా ఉన్నాయి''**

ఆ కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, ''పోలీసులు అరెస్టులకు వెళ్తే కిడ్నాపర్లుగా మారిపోతున్నారా?'' అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించకుండా వ్యవహరించడం చట్టవ్యతిరేకమని తెలియదా అంటూ అసహనం వ్యక్తం చేసింది. గుంటూరు పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తిపై తిరుపతి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేయడం, వారు తప్పు చేశారని చెప్పడానికి నిదర్శనమని కోర్టు వ్యాఖ్యానించింది.

**హెబియస్ కార్పస్ పిటిషన్ — కీలక మలుపు**

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామానికి చెందిన వైఎస్ ఆర్ సీపీ నేత తంబిరెడ్డిని గుట్టు చప్పుడు కాకుండా కిడ్నాప్ చేయడంపై ఆయన కుమారుడు నితిన్ రెడ్డి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం, పోలీసుల చర్యలను తప్పుబట్టింది. గుంటూరు పోలీసులు అరెస్టు చేసిన వైఎస్ ఆర్ సీపీ నేత తంబిరెడ్డికి వెంటనే 41ఏ సీఆర్ పీసీ నోటీసు జారీ చేయాలని, అరెస్టు ప్రక్రియపై పూర్తి వివరణ సమర్పించాలని, అరండల్ పేట ఎస్సై, గుంటూరు ఎస్పీలకు నోటీసులు జారీ చేసింది. సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని సూచించింది.

## అమరావతికి చట్టబద్ధతకల్పించడం పై సంబరాలు.



తొట్టంబేడు, ఏప్రిల్ 02,మనం న్యూస్. అమరావతికి చట్టబద్ధతకల్పించడం పైతొట్టం బేడు లో టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం 5 కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజారిటీతో పార్లమెంటు ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్యా-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తొట్టంబేడు మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భీమల భాస్కర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, గుర్రప్ప నాయుడు కండిగ లెక్కల మురళి నాయుడు, తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు వట్టికుండల పవన్ నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సర్పంచ్ మాధవి, ఆయా కట్టు వైస్ చైర్మన్ ఘట్టమనేని శంకర్ నాయుడు, జనసేన నాయకుడు అంజూరు చక్రధర్ మరియు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధతకల్పించడం పై సంబరాలు.



తోట్టంబేడు, ఏప్రిల్ 02,మనం న్యూస్. అమరావతికి చట్టబద్ధతకల్పించడం పైతోట్టం బేడు లో టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం 5 కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజారిటీతో పార్లమెంటు ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్యా-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తొట్టంబేడు మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భీమల భాస్కర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, గుర్రప్ప నాయుడు కండిగ లెక్కల మురళి నాయుడు, తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు వట్టికుండల పవన్ నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సర్పంచ్ మాధవి, ఆయా కట్టు వైస్ చైర్మన్ ఘట్టమనేని శంకర్ నాయుడు, జనసేన నాయకుడు అంజూరు చక్రధర్ మరియు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోట ప్రజలకు తప్పని వీధి కుక్కల బెడద

▪ భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ వాసులు



బి.కొత్తకోట ఏప్రిల్ 2 మనం న్యూస్ : బి.కొత్తకోట ప్రజలకు వీధి కుక్కల బెడద తప్పడం లేదు.గురువారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో వీధికుక్కలు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న యువకులను వెంబడించడంతో అదుపుతప్పి కిందపడ్డ పడ్డారు.ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి.ప్రతినిత్యం వాహన దారులు,పట్టణ వాసులు వీధి కుక్కలు దాటికి భయబ్రాంతులకు గురవుతున్నారు.నగర పంచాయతీ అధికారులకు పన్నులపై ఉన్న శ్రద్ధ ప్రజల భద్రతపై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒంటరిగా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుక్కల బెడదపై పలుమార్లు నగర పంచాయతీ అధికారులకు విన్నవించినా ఎటువంటి ప్రయోజనం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా వీధి కుక్కల బారి నుండి రక్షణ కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## వైకాపా పట్టణ ఇంటిలెక్టువల్ అధ్యక్షుడిగా సంకు హరికృష్ణ సబ్జీ

▪ శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



బి.కొత్తకోట ఏప్రిల్ 2 మనం న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ ఇంటిలెక్టువల్ అధ్యక్షుడిగా హరికృష్ణ సబ్జీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ వైయస్సార్సీపి లో కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో న్యాయం జరుగుతుందన్నారు.పార్టీ కోసం పనిచేసిన వారికి నూతన కమిటీలకు పారదర్శకంగా ఎంపిక చేస్తున్నా మన్నారు.ఈ సందర్భంగా ఇంటిలెక్టువల్ అధ్యక్షుడు హరికృష్ణ సబ్జీ మాట్లాడుతూ తనకు ఇంటిలెక్టువల్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ కి ధన్యవాదాలు తెలిపారు.ఫోటో రైట్ అప్: వైసీపీ పట్టణ ఇంటిలెక్టువల్ అధ్యక్షుడి సంకు హరికృష్ణ సబ్జీ ఫోటో (01)

## ఒకే రాష్ట్రం ఒకే అమరావతి--కల నెరవేరింది అమరావతి మనదైంది--అమరావతికి జై కొట్టిన తెలుగు తమ్ముళ్లు:!



పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్: ఒకే రాష్ట్రం ఒకే అమరావతి కల నెరవేరింది అమరావతి మనదైందంటూ తెలుగు తమ్ముళ్లు జై కొట్టారుగురువారం రాత్రి పూతలపట్టు అంబేద్కర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతికి జై కొట్టి కొట్టారు ఈ కార్యక్రమం పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించుకుని అమరావతికి జె కొడుకు ఆనంద వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించడం గర్వించ దగ్గర విషయమని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కి తెలుగుదేశం నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాణిపాకం బోర్డు నెంబర్ నాగరాజు నాయుడు మాజీ టిడిపి కన్వీనర్ చంద్రమౌళి టిడిపి నాయకులు గుంటూరు మురళి గొడుగు చింత దాము నాగయ్య బూసిపల్లి దాము ఏకాంతరం భాను ప్రసాద్ బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్ కూటమి నాయకులు అందరూ అమరావతికి జై కొట్టి వానాసంచాలో తేల్చి ఆనందాన్ని తెలియ పరుంచారు అనంతరం మండల కన్వీనర్ దొరబాబు కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లకు తినిపించారు

## రాష్ట్ర రాజధాని అమరావతి కి చట్టబద్ధత.

కలికిరి ఏప్రిల్ 2 మనం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కలల రాజధాని అమరావతి కి భారత పార్లమెంటు లో చట్టబద్ధత కల్పించడంతో గురువారం కలికిరిలో సంబరాలు మిన్నంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డీవై ఎంపీడీవో మహమ్మద్ రియాజుద్దీన్, ఈవో జి.అశోక్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మేజర్ పంచాయతీ ఆవరణలో దివ్వెలు వెలిగించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని గా అమరావతి కి చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ఈ నిర్ణయం లో భాగస్వామ్యులైన దేశంలో అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు రాజధాని అమరావతి కి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనియమని పేర్కొన్నారు.



## తయ్యూరు రమేష్ ని పరామర్శించిన టిడిపి యువ నాయకుడు పైనేని మురళి

స్ ఆర్ పురం ఏప్రిల్ 2 మనం న్యూస్..ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన రమేష్ ప్రమాదంలో గాయపడ్డ సమాచారం అందుకున్న టిడిపి యువ నాయకుడు పైనేని మునెమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పైనేని మురళి గురువారం పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో తిరగాలని ఆ భగవంతుని కోరి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్కలపూడి బాబు నాయుడు త్యాగరాజు నాయుడు తులసి యాదవ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబదత బిల్లుకు మదతుగా స్కూటర్ ర్యాలీ చేసిన టిడిపి నేతలు



పిచ్చాటూరు ఏప్రిల్ 2 మనం న్యూస్:మండల కేంద్రమైన పిచ్చాటూరు పట్టణంలో గురువారం సాయంత్రం టిడిపి సత్తి వేడు నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కమిటీ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నేతలు అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతుగా బైపాస్ నుంచి బస్టాండు మరియు బజార్ విధులలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం తెలిపిన ఎంపీలకు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధానమంత్రి మోడీకి అభినందనలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సాహసోపేతమైన నిర్ణయానికి పూనుకున్న సీఎం చంద్రబాబు నాయుడు కీర్తి ప్రతిష్టలు అజరామం అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కె .సతీష్ నాయుడు నాయకులు డి పద్మనాభ రాజు, గిరిబాబు, త్యాగరాజు, గజేంద్ర రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## అమరావతి శాశ్వత రాజధాని పట్ల తెదేపా నాయకులు సంబరాలు

▪ మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 2 మనం న్యూస్... అమరావతి శాశ్వత రాజధాని పట్ల ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ లో టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని పార్లమెంటు సాక్షిగా చట్టం చట్టబద్ధత లభించడం చారిత్రాత్మకత విషయమని తెలిపారు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ పురం మండలంలో ఆ 23 పంచాయితీల్లో రాత్రి 7 గంటలకు ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు దీపాలు వెలిగించి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు సహకార సంఘ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటచలం జిల్లా కార్యనిర్వక కార్యదర్శి తరుగు పూర్ణిమ బాబు, జలంధర్ నాయుడు సూరి రెడ్డి,రామిరెడ్డి మాధవ బల్ల దేవరాజు నాయుడు మాధవ నాయుడు చంద్రబాబు నాయుడు ఆనంద్ మనీ కుప్పయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగాశుక బ్రహ్మ ఆశ్రమ వార్షికోత్సవం.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్. శ్రీకాళహస్తి శ్రీ శుక బ్రహ్మ ఆశ్రమం 76వ వార్షికోత్సవంగురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పేరిట కొనసాగుతున్న కళాశాలలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థినీ స్రవంతి కి ప్రోత్సాహక నగదు బహుమతి పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానంద స్వామి అందించి ఆశీర్వదించారు. భజగోవిందం గ్రంధాన్ని ఆవిష్కరించారు. కర్మ ఫల అనుసారం జన్మలు లభిస్తాయని రాగద్వేషాలకతీతంగా ఆధ్యాత్మిక చింతనతో సనాతన ధర్మాన్ని పాటించాలని ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామి పిలుపునిచ్చారు.

## అమరావతి రాజధానికి మద్దతుగా గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల వినూత్న కార్యక్రమం




రామకుప్పం: ( ఏప్రిల్2) మనం న్యూస్ ఈరోజు పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేకంగా ఆనందోత్సవాలు నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు “అమరావతి” అనే ఆకారంలో కూర్చొని తమ మద్దతును వినూత్నంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం చూసిన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర్ గాంధీ మాట్లాడుతూ, “అమరావతి మన రాష్ట్ర అభివృద్ధికి ప్రతీక. విద్యార్థుల్లో రాష్ట్ర పట్ల బాధ్యతాభావం పెంపొందించడమే మా లక్ష్యం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. మొత్తం కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగింది.




## తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం

▪ టాటా సుమో వాహనం దగ్ధం

తిరుమల, ఏప్రిల్ 02, మనం న్యూస్:తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో జీ ఎన్సీ టోల్ గేటు కు సమీపంలోని దివ్యారామం వద్ద సుమో లో చెలరేగిన మంటలు కలకలం రేపాయి. గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది.సకాలంలో మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది... బ్యాటరీ హీట్ కావడంతో మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వేగంగా మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకారంగా ఘాట్రోడ్లో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి.తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ లకు ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్:శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీకాళహస్తి మండల సర్పంచుల పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో,వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచుల అభినందన సభ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు అందరికీ శాలవాలు ఘనంగా సత్కరించారు.

## కూటమి ప్రభుత్వ పట్టుదలతోనే అమరావతికి చట్టబద్ధత.


▪ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్.

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడం ఐదు కోట్ల ఆంధ్రుల చారిత్రక విజయం అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో మూడు రాజధానులంటూ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన జగన్ రెడ్డి, ఇప్పుడు మాట మార్చి అమరావతిపై కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. రాజధాని విషయంలో ఆయనకు ఎప్పుడూ ఒక స్పష్టత లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలు, పార్లమెంట్ మరియు రాజ్యసభ సభ్యులు అందరూ ఏకతాటిపైకి వచ్చి అమరావతికి మద్దతు తెలుపుతుంటే, జగన్ ఆయన పార్టీ సభ్యులు మాత్రం రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదన్నారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దార్శనికత, పట్టుదల వల్లే అతి తక్కువ కాలంలో అమరావతికి ఈ చారిత్రక గుర్తింపు లభించిందనికొనియాడారు.రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల ఐదేళ్ల సుదీర్ఘ పోరాటానికి, త్యాగానికి నేడు పార్లమెంట్ సాక్షిగా పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీనిధి వెలుగు ఏపీఎం డాంగే యాదవ్,సీసీ శివకుమార్ కు ఉత్తమ పురస్కారం.



సత్యవేడు, ఏప్రిల్ 02,మనం న్యూస్:శ్రీనిధి రుణాలుమంజూరు,చెల్లింపులో జిల్లాలోని సత్యవేడు మండలం మొదటి స్థానంలో నిలిచింది.ఈ నేపథ్యంలో శ్రీనిధి రుణాలు మంజూరు చేయడంలోనూ,చెల్లింపుకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తిరుపతి జిల్లా సత్యవేడు పేదరిక నిర్మూలన సంస్థ( వెలుగు) ఏపిఎం డాంగే యాదవ్, సీసీ శివకుమార్లకు ఉత్తమ పురస్కారం ప్రధానం చేశారు.

గురువారం తిరుపతి డిఆర్డిఏ కార్యాలయంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరి ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలను ఏపీఎం డాంగే యాదవ్,సిసి శివకుమార్ లు అందుకున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సినీనటి శ్రేయ షరన్



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వాయులింగేశ్వరుని దర్శనానికి ప్రముఖ సినీనటి శ్రేయ షరన్ కుటుంబ సమేతంగా విచ్చేసియున్నారు. వారిని దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి ఆలయ అతిథి గృహం వద్ద, ఆత్మీయస్వాగతం తెలియజేయటం జరిగింది.తదుపరి వారికి ఆలయం నందు వారు ప్రత్యేక పూజలుని ర్వహించి,శ్రీకాళహస్తీశ్వర స్వామి-అమ్మవార్ల దర్శనం చేయించి వేద ఆశీర్వచనము తీర్థప్రసాదాలు స్వామి అమ్మవాళ్ళ చిత్రపటాన్ని అందించడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి, ఆలయ అధికారులు పాల్గొన్నారు